జిల్లా సమావేశానికి కదిలిన ఎర్ర దండు

విశాలాంధ్ర-చోడవరం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రెండవ జిల్లా మహా సభలకు చోడవరం నుండి జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో సుమారు 200కు పైగా కమ్యూనిస్టు సోదరులు సోమవారం బయలు దేరారు. యలమంచిలిలో జరుగు తున్న జిల్లా మహా సభలకు కమ్యూనిస్టు మహా నేతలు హాజరవుతారని తెలిపారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నుండి సుమారు 200 మందికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

- 19 రోజులకు 34,80,099 నగదు, - 27,500 మి.గ్రా. బంగారం, 601 గ్రాముల వెండి
- ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను వెల్లడి

విశాలాంధ్ర-అనకాపల్లి : శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండి ద్వారా 19రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను సోమవారం నాడు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండపములో సోమవారం హుండీనీ లెక్కించారు. సదరు లెక్కింపులో నగదుగా రూ 34.80.099/- లు, బంగారం గ్రాములు 27,500 మిల్లీగ్రాములు ? వెండి 601 గ్రాములు వచ్చినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను (గొల్ల బాబు) తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, హుండీ పర్యవేక్షకులు టి సాంబశివరావు, కోటమి నాయకులు, అనకాపల్లి, పర్యవేక్షణలో లెక్కింపు జరిగినది. సదరు హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు వారు, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కర్రి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-యస్.రాయవరం : ఎస్ రాయవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ టిడిపి సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ ఏర్పాట్లలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా కర్రి శ్రీనివాసరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి గా మద్దాల శ్రీనివాసరావు, గ్రామ ఉపాధ్యక్షులుగా మక్కా సూర్యప్రకాష్ , గ్రామ కార్య నిర్వాహక కార్యదర్శులుగా కశింకోట శ్రీనివాసరావు, అద్దాల ఈశ్వరరావు, చీపురుపల్లి చక్రరావు, గ్రామ కార్యదర్శులుగా పితాన శివ శంకర్, శ్రీ కశింకోట విజయలక్ష్మి, గాలి నాగలక్ష్మి, గ్రామ కోశాధికారి గా పలివెల అప్పారావు, బూత్ కన్వీనర్లుగా కోన రామమోహనరావు, పేపకాయల త్రిమూర్తులను నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సమక్షంలో ఎస్.రాయవరం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడానికి కమిటీ సభ్యులు, పార్టీ పెద్దలు సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొని ఆటో బోల్తా

పదిమందికి గాయాలు... నలుగురి పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర-కోటవురట్ల : మండలంలో పాత రోడ్డు వద్ద సోమవారం ఆర్టిసి బస్సు ని ఆటో ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో నలుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు నుండి ఆటో ప్రయాణికులను ఎక్కించుకొని కోటవురట్ల వస్తుండగా, కోటవురట్ల మండలం పాత రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సుని ఆటో ఢీకొని బోల్తా పడ్డది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వారందరినీ స్థానిక సిహెచ్‌సికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. వారిలో దాడి లక్ష్మి, ఎస్. నూకరత్నం, జి. నాగ పద్మల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని 108లో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మిగిలిన వారు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు పొందుతున్నారు.

అంగన్వాడీ వర్కర్‌పై రాజకీయ వేధింపులు తగదు

విశాలాంధ్ర-పరవాడ : అంగన్వాడీ వర్కర్ పై రాజకీయ వేధింపులు తగదని, వేదింపులకు పాల్పడ్డ ఆ పంచాయతీ సర్పంచ్, ఐసీడీఎస్ సీడీపీవో పై చర్యలు తీసుకోవాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి నారాయణ డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. వేదింపులకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఈ నెల రెండో తేదీన రావాడ గ్రామంలో జరిగిన కిషోర్ వికాసం కార్యక్రమంలో ఏ విధమైన సంబంధం లేకపోయినా అంగన్వాడిపై రాజకీయ వేధింపులకు పాల్పడి వారి రాజకీయ ఆధిపత్యం కోసం అంగన్వాడి కార్యకర్తకి గ్రామ సర్పంచ్ మోటారు సన్యాసినాయుడు ఐసిడిఎస్ సిడిపిఓ ద్వారా మెమో జారీ చేయించి ఆమెమో కాఫీని వాట్సాప్ గ్రూపుల్లో పెట్టి ఆమెను మానసికంగా వేధించారని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఏ విధమైన విచారణ లేకుండా మెమో జారీ చేసారని, ఆ మెమో కూడా అంగన్వాడి వర్కర్ కి ఇవ్వకుండా గ్రామ సర్పంచ్ కి అందజేసి రాజకీయ వేదింపులకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈ విషయమై సమగ్ర విచారణ చేసి రాజకీయ వేదింపులకు పాల్పడ్డ సర్పంచ్ పైనా, సిడిపిఓపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, ఎం. అమ్మాజీ, రత్నం, వెంకటలక్ష్మి, పార్వతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో పుల్లేటి సతీష్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-చోడవరం : ఈనెల 4న విజయవాడ యోగ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో 40 నుండి 55 సంవత్సరాల విభాగంలో చోడవరం యోగా గురువు పుల్లేటి సతీష్ ప్రధమ స్థానం పొంది, బంగారు పతకం సాదించినట్లు పతంజలి యోగా శిక్షణ కేంద్రం వర్గాలు సోమవారం మీడియకు తెలిపారు. అలాగే యోగ గురువు సతీష్ మాట్లాడుతూ కష్టమైన ఆసనాలు హస్త వృక్షాసనం, పద్మ మయూరీ ఆసనం, వేగ్రా ఆసనం చేయడం ద్వారా ఈ పోటీలలో గెలుపొందినట్లు తెలియజేశారు. జూన్ 6, 7, 8 తేదీల్లో వెస్ట్ బెంగాల్ కలకత్తాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, గెలుపొంది రాష్ట్రానికి, అనకాపల్లి జిల్లాకు, చోడవరంకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని తెలిపారు. యోగ గురువు సతీష్‌ను పసుమర్తి అశోక్, డాక్టర్ బంగారు కృష్ణ, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, రాయి సూర్యనారాయణ రెడ్డి, అప్పారావు, పసుమర్తి గుప్తా యోగ టీచర్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్, యోగ కేంద్రం సభ్యులు, చోడవరం ప్రముఖులు, ప్రజలు అభినందించారు.

చంద్రబాబు పాపాలే భక్తుల పాలిట శాపాలు

శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స విమర్శ

విశాలాంధ్ర-అనకాపల్లి : కూటమి పాలన రాక్షస పాలనను తలపిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఆరోపించారు. టీడీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. అలాగే, చంద్రబాబు పాపాలకు భక్తులు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సోమవారం వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, బుడి ముత్యాల నాయుడు, ధర్మశ్రీ, పెట్ల ఉమా శంకర్ గణేష్, వరుదు కళ్యాణి, కంబాల జోగులు, అదీప్ రాజు, కన్నబాబు రాజు, మలసాల భరత్, శోభ హైమవతి, మాజీ ఎంపీ సత్యవతి, బొడ్డెడ ప్రసాద్, కేకే రాజు, పార్టీ నేతలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా వైఎస్ జగన్ పరిపాలన చేశారు. చంద్రబాబు మోసపూరిత హామీలతో వైఎస్సార్‌సీపీ ఓడిపోయింది. కూటమి పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందో ఒకసారి ఆలోచించాలి. 11 నెలల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం. 11 నెలల్లో లక్ష 50 వేల కోట్లు అప్పు చేశారు. ఇంత అప్పు చేసిన చరిత్ర గతంలో ఎన్నడూ లేదు.అప్పు చేసిన లక్ష 50 వేల కోట్లు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కూటమి పాలనలో ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదు. భర్త చనిపోతేనే కొత్త పెన్షన్ భార్యకు ఇవ్వాలని జీవో ఇచ్చారు. వైఎస్ జగన్ పాలనలో అర్హులకు పెన్షన్ లు అందజేశారు. మళ్ళీ పెళ్లి అన్నట్లు అమరావతికి పున: ప్రారంభం చేశారు. అమరావతికి లక్ష కోట్లు తెచ్చుకోవాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుకు లేదా?. విశాఖ నూతన రైల్వే జోన్ ఏమైంది?. రైల్వే భవనాలు ఎందుకు నిర్మించలేదు. మూడు టీవీలు మూడు పేపర్లతో పబ్బం గడుపుతున్నారు. 99 పైసలకు ఎకరా భూమి ఇస్తున్నారు. రాష్ట్రాన్ని ఏం చేయాలని చూస్తున్నారు. సింహాచలం కొండ మీద మరణాలు సంభవించాయి. నాయకుల ప్రచార పిచ్చితో ఏడుగురు భక్తులు మరణించారు. సింహాచలంలో మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని అన్నారు.

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ. టీడీపీ ఓడిపోయిన తరువాత నాలుగేళ్ల పాటు టీడీపీ కార్యకర్తలు, నాయకులు బయటకు రాలేదు. ఆరు నెలలకే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ధైర్యంగా రోడ్డు మీదకు వస్తున్నారు. వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్తే అక్కడికి వేలాది మంది ప్రజలు తరలి వస్తున్నారు. రానున్న రోజుల్లో జగనన్న 2.0 పాలన వస్తుంది. కార్యకర్తలకు అండగా వైఎస్ జగన్ ఉంటారు. 60 అడుగుల గోడ కట్టలేని వ్యక్తి అమరావతి కడతానని మాట్లాడుతున్నారు. చంద్రబాబు ఎప్పుడూ అధికారంలోకి వచ్చిన భక్తులు చనిపోతున్నారు. చంద్రబాబు పాపాలకు భక్తులు శిక్ష అనుభవిస్తున్నారు అని అన్నారు.

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ వైఎస్ జగన్ రామరాజ్య పాలన అందించారు. కూటమి రాక్షస పాలనను తలపిస్తుంది. ఏపీని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చివేశారు. ప్రతీ కార్యకర్తకు వైఎస్ జగన్ అండగా ఉంటారని అన్నారు.

కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. అమర్నాథ్‌కు అనకాపల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సంతోషం. కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుంది. పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు.మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక తప్పుడు కేసులు పెడుతుంది. వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కుంటున్నాము. ప్రభుత్వంపై వ్యతిరేకత మూడు నెలలకే బయట పడింది. టీడీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారు.

కన్నబాబు రాజు మాట్లాడుతూ..కూటమిలో గొడవలు అప్పుడే మొదలయ్యాయి. 2026లో కూటమిలో చీలిక ఏర్పడుతుంది. చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎన్నడూ అమలు చేయరు. రానున్న రోజుల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందన్నారు.బుడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ..'పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదు. వైఎస్ జగన్ నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేస్తారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాబోతుంది. ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజు దగ్గరలోనే ఉంది అని అన్నారు.

చోరీ సంఘటనలు పునరావృతమైతే టిసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తా!

- మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు
- విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాఠశాలలో చోరీ సంఘటనలు పునరావృతం అయితే విద్యార్థులకు టిసీలు ఇచ్చి పంపించేస్తామని మండల విద్యాశాఖ అధికారి జి. రమేష్‌బాబు హెచ్చరించారు. పాల్తేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి జి.రమేష్ బాబు పాఠశాలలో విచారణ నిర్వహించారు. తరగతి గదుల్లో ఫ్యాన్ల రెక్కలు విరిచేసినట్టు, విద్యుత్ బోర్డులు ధ్వంసం చేసినట్లు, ట్యాపులు విరిచినట్టు పరిశీలించారు. అనంతరం హెచ్‌ఎం అన్నపూర్ణతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరిగిన నష్టాన్ని తాము రిపేర్లు చేయిస్తామని తల్లిదండ్రులు చెప్పినట్లు మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. అలాగే వాచ్ మెన్ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు.

మత్స్యకార భరోసా ఏది..?

పరిహారం అందని మత్స్యకారులు ఆగ్రహం



విశాలాంధ్ర-అచ్యుతాపురం : మత్స్యకారు భరోసా ఇంకా కొంతమంది వేట నిషేధ పరిహారం అందక మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక సచివాలయ సిబ్బందిని మత్స్యకార భరోసా అందని మత్స్యకారులు, మత్స్యకార నాయకులు నిలదీశారు . ఇటీవల ప్రభుత్వ అందజేసిన మత్స్యకార భరోసాలో పూడిమడలో ఇంకా 200 మందికి మత్స్యకార భరోసా అందలేదని ఆందోళన చెందుతున్నారు. మత్స్యకార భరోసా అనేది వేట నిషేధ పరిహారమని వెంటనే మత్స్యకారులు ఖాతాలలో మత్యకారు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. తాము మత్స్యకారులమేనని, తమకు ఎందుకు వేట నిషేధ పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మచ్చ గారి భరోసా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు ఉమ్మిడి అప్పారావు, మేరుగు చినరాజులు, వైసిపి జిల్లా స్పోక్స్ పర్సన్ ఉమ్మిడి జగన్, మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ప్రజాప్రతినిధులు సూచనలు, సలహాలు అమలు చేయాలి
జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలుపుటకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా మండలి సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి జిల్లాను యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు గాను ప్రణాళికలను తయారుచేయాలని తెలిపారు. వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో సాగునీటి కాలువలు, నిర్మాణాలు నిర్వహణ పూర్తిచేసి తొలకరి నాటికి సాగునీరు అందించుటకు యిబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరం, నాణ్యమైన విద్యుత్ అందించాలని తెలిపారు. చోడవరం షుగర్ ఫాక్టరీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలవడం జరుగుతుందని, డిస్టిలరీ ఏర్పాటుకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిదుల సూచనలు, సలహాలను అధికారులు అమలు చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో జరుగు పనులను శాసనసభ్యులకు తెలియజేయాలని, వారిని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిసాధించాలని తెలిపారు. పదవతరగతి ఫలితాలలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 81కాగా 88.25 శాతం ఉత్తీర్ణత సాధించి గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలతో 5వ స్థానం సాధించడం అభినందనీయమని తెలిపారు. కె.జి.బి.వి. పాఠశాలలలో కూడా ఇంటర్మీడియెట్ లో మొదటి స్థానం, పదవతరగతిలో మొదటి స్థానంగా జిల్లా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి అడ్మిషన్లను చేపట్టాలని విద్యా శాఖ అధికారులను సూచించారు. ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ ఏర్పాటుచేసుకొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక,ఉద్యాన రంగాలలో అబివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జిల్లా సమీక్షా మండలి సమావేశంలో ప్రతిసారి కొన్ని అంశాలపై ప్రత్యేకంగా చర్చించాలని తెలిపారు. ఈ సమావేశంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని సమ్మర్ ఏక్షను ప్లానుపై చర్చించాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా త్రాగునీటికి యిబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాడయిన బోర్ల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మంచినీటి సమస్యలపై ప్రజలు పిర్యాదులు చేయుటకు వీలుగా జిల్లాలో ప్రత్యేకంగా మోనిటరింగు సెల్ ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని తెలిపారు. మండలాలలో పాడయిన మోటార్లు స్థానంలో అమర్చుటకు రెండు మోట్లార్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. దేవాదాయశాఖకు చెందిన భూములలో విద్యుత్ శాఖ ద్వారా సోలారు ప్రోజెక్టులు ఏర్పాటుచేయాలని, అందువలన దేవాలయాలకు ఆదాయంతో పాటు, ఆస్తులు పరిరక్షించబడతాయని తెలిపారు. ప్రభుత్వభూములు ఏలేరు కాలువ, గట్లను కూడా వినియోగించుకోవాలని సూచించారు. పశువుల నీటి తొట్టెల నిర్వహణ బాద్యతలను గ్రామ సెక్రటరీకి గాని, సచివాలయ సిబ్బందికి గాని అప్పగించాలని తెలిపారు. పంచాయతీలకు సరఫరా చేస్తున్న వస్తువులు మార్కెట్ రేటు కంటే ఎక్కువగా ఉన్నాయని, సర్పంచ్‌లు నేరుగా వారికి కావలసిన వస్తువులు కొనుక్కొనేలా అవకాశమివ్వాలని తెలిపారు.

శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గోవాడ చక్కెర కర్మాగారం రైతులకు వెంటనే బకాయిలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, కార్మికులకు కలిపి సుమారు 40 కోట్లు బకాయిలు ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులకు మార్చి 31 నుండి కూలిపనులు డబ్బులు బకాయిలు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. మినరల్ ఫండు అన్ని మండలాలకు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన విషయాలను, తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూడు లక్షల యాబది వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. స్థానిక యువతకు పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించుటకు వారికి నైపుణ్యశిక్షణ అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, జివియంసి మేయరు పి. శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జి, మల్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పి.వి.జి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జనసేన నాయకులు రూ.10వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలో షార్ట్ సర్క్యూట్ వల్ల జన సైనికుడు యెన్నింటి లీల తేజ ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. తేజ బాగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సబ్బవరం పంచాయతీ జనసేన నాయకులు సోమవారం తేజ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాల ప్రభుత్వం నుండి సహాయ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు బలిరెడ్డి అప్పారావు , మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు , బైలపూడి దేవుడి బాబు ,గండి దుర్గాప్రసాద్ , బంతి కోళ్ల పద్మ ,తాటిపాముల శేఖర్, జెట్టి ప్రసాద్, పల్లి మంగరాజు, కాపు శెట్టి ప్రసాద్,బండారు శ్రీను, వాకాడ తేజ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కె కోటపాడు : లేబర్ కొడ్‌లను రద్దు చేయాలని కోరుతూ మే 20 న చేపట్టిన సమ్మె జయప్రదం చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి ఈ.నాయుడుబాబు అన్నారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన బుక్ లెట్ విడుదల చేశారు. మే 20 సమ్మెలో మండలంలోని అన్ని స్కీం వర్కర్లు అంగన్వాడీ,ఆశ,మధ్యాహ్నం భోజన కార్మికులు, ఐకెపి, ఔట్సోర్సింగ్ కార్మికులు, దేశవ్యాప్త జాతీయ కార్మిక సంఘాలు పిలుపు మేరకు పాల్గొనాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి జి.నాయనబాబు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సీ 50 ప్రకారంగా అమలు చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 20న సమ్మెలో రైతు సోదరులు కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా సంఘాలు కన్వీనర్ ఎర్ర దేముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-పాయకరావుపేట : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం, ఇంగ్లీషు పదాలు చదివించడం, లెక్కలు నేర్పించడం చేశారు. అలాగే విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. భారతదేశ మ్యాప్‌లో రాష్ట్రాలు, నదులు, సరిహద్దులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సీతారామమూర్తి, గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

కోటవురట్లలో నేడు హోంమంత్రి అనిత పర్యటన

విశాలాంధ్ర-కోటవురట్ల : రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం మండలంలో పర్యటిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక తెదేపా నాయకులతో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగు శంకుస్థాపన కార్యక్రమ పనులను పరిశీలించారు. కస్తూరిబాయ్ గాంధీ విద్యాలయంలో అదనపు భవనాల నిర్మాణానికి హెూం మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన కార్యక్రమం చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెదేపా నాయకులు కసిరెడ్డి ఏసు, సిద్ధాబత్తుల వరహాలబాబు గంట్యాడ లోవరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై అవగాహన

విశాలాంధ్ర - అచ్యుతాపురం: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాయాధికారి డి.కోటేశ్వరరావు వేసవి విజ్ఞాన తరగతులను నిర్వహించారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరైన పిల్లలకు రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు పిల్లలకు ఆంగ్లంలో పట్టు సాధించుటకు అవసరమైన మెలకువలను నేర్పించారు. పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలకు బిస్కెట్లు అందజేశారు

టీడీపీ సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర - సబ్బవరం: పెందుర్తి నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు వెనుకబడి ఉందని త్వరితగతిన పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మండలంలోని ఇరువాడ దరి ఉన్న ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కష్టపడే వారికి గుర్తింపు నిస్తుందని,టిడిపి సభ్యత్వాలు నియోజకవర్గం లో పూర్తి స్థాయిలో పూర్తిచేయాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో నేతలంతా సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. అలాగే జూన్ నాటికల్లా నామినేటెడ్ పోస్టులతో కష్టపడిన వారందరికీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ఎటువంటి పైరువీలకు తావులేకుండా కష్టపడే వారికీ గుర్తింపు ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత ప్రభుత్వంలో తమను కూడా కక్ష సాధింపుగా జైలుకు పంపించారని, జగన్ దుర్మార్గ పాలన నుండి రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వంతో విముక్తి కలిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఆయన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు జిల్లా టీడీపీ రూరల్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, టీడీపీ నేతలు పి బి ఎస్ ఎన్ రాజు, గండి వంశీ దీప్,గండి దేముడు కోటాన అప్పారావు, మొల్లి ముత్యాల నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, పల్లా తాతారావు, రేసుపూడి రమణ, పదాల వెంకటరమణ, ఆకుల గణేష్, కరణం రామునాయుడు, గవర అప్పారావు, సర్పంచులు ఎంపీటీసీలు నియోజవర్గ టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి పండగ అనుపు

విశాలాంధ్ర - సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ ఐదు గ్రామాలు ప్రజలు ఆరాధ్యదైయమైన, అమ్మలగన్నమ్మ, భక్తులు కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరజల్లుతున్న శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి పండగ అనుపు మహోత్సవం ఈనెల 6వ తేదీన మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ పండగ మహోత్సవానికి భారీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప,దీప నైవేద్యాలతో, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. అమ్మవారి గుడిని పూలదండలతో,విద్యుత్ దీపాలంకరణతో అలంకరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారి ఘటాలతో, మహిళా కోలాటాలతో,అమ్మవారు వేషాలతో, భారీ మందు గుండు బాణా సంచలతో, తీన్మార్ డప్పులతో, పలు సంస్కృత కార్యక్రమాలతో గ్రామ పురవీధులలో ఊరేగిస్తూ అణుపు మహోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. రాత్రి 7 గంటల నుండి పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: బుచ్చయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో నేడు 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దాకవరపు నాగేశ్వర దేవి అధ్యక్షతన నిర్వహించబడుతుందని ఎంపీడీవో వి.విజయలక్ష్మి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, స్థానిక జడ్పిటిసి సభ్యులు దొండా రాంబాబు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని ఈ కార్యక్రమానికి మండలంలోని ఉన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని అదేవిధంగా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్నటువంటి అన్ని అంశాల పట్ల పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.

పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీకి సరైన వివరణతో సమాధానం యివ్వాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ మరియు మండల ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై జిల్లా కలెక్టరు శాఖల వారీగా సమీక్షచేసారు. అర్జీల పరిష్కార ప్రక్రియపై ప్రతి శాఖ అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్థమయ్యేవిధంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కరోతి గణేష్ అకాల మరణం పార్టీకి తీరని లోటు

- వైసీపీ అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో ఉమ్మలాడ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని కరోతి గణేష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందడంతో సోమవారం గణేష్ మృతదేహాన్ని వారి గ్రామానికి తీసుకుని రావడం జరిగింది.స్వయంగా ఉమ్మలాడ గ్రామం వెళ్లి కరోతి గణేష్ మృతదేహం వద్ద పూలమాలవేసి వైసీపీ అరుకు పార్లమెంట్ పరిశీలకులు,రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ నివాళులర్పించారు.గణేష్ అకాల మరణం పార్టీకి ఎంతో తీరని లోటుని బొడ్డేడ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర -మునగపాక:ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మునగపాక ఎస్.ఐ పి.ప్రసాదరావు అన్నారు.మండలంలో గల ఒంపోలు పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీలు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం వాహనాలు ప్రయాణం సాగించాలని,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇచ్చినట్టయితే వాహనాలను సీజ్ చేసి వాహనదారుడుపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలి ఎస్.ఐ పి.ప్రసాదరావు సూచించారు.

గుడివాడకు శుభాకాంక్షలు తెలిపిన కంబాల, చిక్కాల

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పాయకరావుపేట వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొడిపిల్లి అప్పన్న, పన్నీరు పాపారావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, వంగలపూడి రామారావు, చేపల తాతాజీ, దేవవరపు వెంకటేశ్వరరావు, నాగభూషణం, నరసింహరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యదర్శిగా రాపేటి

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని నల్లరేగులపాలెం గ్రామానికి చెందిన రాపేటి రాము అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యదర్శిగాను, పెందుర్తి నియోజకవర్గ మండలం వైసీపీ కార్యకర్తల నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులుగా ఎన్నికయినట్లు అయన ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ మండలంలోని ఆదివారం జరిగిన పెందుర్తి నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయిసమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమరనాద్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామును అమరనాద్ దుశాలువా తో సత్కరించి అభినందించారు.రాపేటి రాము గతంలో తన సతీమణి ని నల్లరేగుల పాలెం సర్పంచ్ గాను, ప్రస్తుత బంగారమ్మపాలెం ఎంపీటీసీ గాను పదవులు చేపట్టారు. ఈ సందర్భంగా రాపేటి రాము మాట్లాడుతూ తాను గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసానని, అలాగే వైసీపీ ఆవిర్భావం నుండి చురుగ్గా పనిచేస్తూ క్రియాశీల రాజకీయాల్లో పనిచేసినట్లు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు అమరనాద్ కు, పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అదీప్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా తన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ సీఎం బూడిముత్యాలనాయుడు, పెందుర్తి మాజీ శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , చోడవరం మాజీ శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, నిజయోజక వర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు అధికసంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని వడ్డాది సబ్ స్టేషన్‌కి కూతవేటు దూరంలో ఉన్న బంగారు మెట్ట గ్రామం మెయిన్ రోడ్‌లో విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలను వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వాటి పర్యవేక్షణ పట్ల శ్రద్ధ చూపడం లేదని ఇటీవల తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్న సరే సంబంధిత శాఖ అధికారులకు పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంతో అధికారులు చోద్యం చూస్తున్నారని,నిత్యం ప్రజల సంచరిస్తున్న ప్రదేశంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండడంతో భయాందోళనలో ఉన్న ప్రజలు విద్యుత్ శాఖ అధికారులు తీరుపై మండిపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు వసూళ్లపై ఉన్న శ్రద్ధ పనుల చూపడం లేదని ప్రజలు వాపోతున్నారు. కిందికి వేలాడుతున్న వైర్లుకు జాయింట్లు ఉన్న దగ్గర సీల్డ్ చేయలేదని ఏ క్షణాన ఏం జరుగుతుందోనని నిత్యం భయపడుతున్నామని ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సీఐని కలిసిన కూటమి నేతలు

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం సి.ఐ గా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర రావు ని సోమవారం బాటజంగాలపాలెం గ్రామ సర్పంచ్ పదాల వెంకటరమణ ఆధ్వర్యంలో కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛము అందజేసే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు గోంఫ నర్సింగరావు గ్రామ్ పార్టీ అధ్యక్షులు మురకాడ వీర వెంకటప్పలరాజు మాజీ సర్పంచ్ కాపుశెట్టి నరసింహం. మాజీ ఉపసర్పంచ్ కాపుశెట్టి వెంకట్, బిజెపి మండల పార్టీ నాయకులు మండలచక్రి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని ఆరిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006-07 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపురూప కలయక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 19ఏళ్ళ తర్వాత పదవ తరగతి బ్యాచ్ కు చెందిన సుమారు 70 మంది విద్యార్థులు ఒకచోట కలిసి ఈ పూర్వ విద్యార్థుల అపురూప కలయికను ఏర్పరచుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము విద్యార్థులుగా ఉన్నప్పుడు చేసిన చిలిపి చేష్ట లను, మధుర స్మృతులను గుర్తు చేసుకుని నెమరు వేసుకున్నారు. అలాగే తమ బ్యాచ్ కు చెందిన ఏ ఒక్కరికైనా ఆపద వచ్చిన, కష్టం వచ్చినా విద్యార్థులంతా ఏకమై వారిని ఆదుకోవాలని తీర్మానం చేసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా తమకు విద్యా, బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించి సన్మానం చేశారు. సత్కరించిన వారిలో తెలుగు ఉపాధ్యాయులు కామేశ్వరి,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు దీప సుందరి, హేమ శైలజ, సైన్స్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, గణితం ఉపాధ్యాయులు ఆర్ఎస్ రాజు,హిందీ ఉపాధ్యాయులు లలిత ఉన్నారు. అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేసుకుని ఆహ్లాదంగా గడిపినట్లు వారు తెలిపారు.

గతంలో ఇచ్చిన ఆదరణ పథకం డిడిలు ఇప్పించండి

విశాలాంధ్ర -యస్.రాయవరం: 2014-2019 మధ్యకాలంలో ఆదరణ పథకం కొరకు ఇచ్చిన డిడి లు తిరిగి ఇప్పించాలని రేవు పోలవరం టిడిపి నాయకులు ఎంపీడీవో సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.

సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన కలిసి పథకంలో భాగంగా 90 శాతం సబ్సిడీపై పనిముట్లు ఇస్తామని ప్రభుత్వం ఆదేశించడంతో 10 శాతం నగదు గల డీడీలను ఇవ్వడం జరిగిందని అన్నారు. పనిముట్లు ఇవ్వకపోగా మా డిడి ని కూడా ఇవ్వలేదని తక్షణమే వాటిని తిరిగి ఇప్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొవిరి బంగారి ,టిడిపి సీనియర్ నాయకులు కోడా లోవరాజు ,తదితరులు పాల్గొన్నారు .